# ముసలివాని ప్రేమలేఖ

*భైరవభట్ల కామేశ్వర రావు*

ప్రియమగు భార్య సన్నిధికి ప్రేమతో నీ పతి వ్రాయు లేఖ, ఆ
దయగల దైవమే మనల దారుణరీతిని వేరు జేసె, యీ
వయసున నొంటిగా బ్రతుకు భారము నీడ్చుట కష్టమే సుమీ!
అయినను నీ స్మృతుల్ కవితలల్లుచు కాలము నెట్టుచుంటిలే.



చూచి యేళ్ళు దాటె నీ చిన్నకొడుకుని,
పక్షమయ్యె పెద్దవాని గలసి
ఎవరి బ్రతుకు వారి దీ తండ్రి కోసమై
సమయమీయ నెవరి సాధ్యమగును!

కన్నకొడుకులు నన్నింత కనికరించి
వృద్ధ శరణాలయమ్మున వేసినారు
నెలకి చెరి యైదువందల నిచ్చుచుండి
రింత యైనను చేయు వారెంత మంది?

ఐన నదేమొ గాని హృదయమ్మున నొక్క విషాదరేఖ, దుః
ఖానల తప్తమైనటుల ఆత్మ తపించుచునుండె, గుండెలో
యే నరమో కలుక్కుమను యే గత జీవిత జ్ఞాపకమ్ములో
మానస వీధిలో నిలచి మాటికి మాటికి గేలిసేయగా!

ప్రక్కచూపులు చూడ పసిగట్టి ఒక మొట్టికాయను నెత్తిపై వేయు చేయి,
గోరుచుట్టైనపుడు కొసరి గోర్ముద్దలు ప్రేమ మీరగ తినిపించు చేయి,
పొలమారినంతనె తలచెనెవరో యంచు తలపైని పలుమార్లు తట్టు చేయి,
నడిరేయి దడబుట్టి తడబాటుతో లేచి నప్పుడు గుండెల నద్దు చేయి,

పట్టి పీడననుచు ఒట్టు పెట్టిన చేయి
పట్టు వీడె, బ్రతుకు వట్టి పోయె!
ఒక్క చేయి రాదు ఓదార్పు నీయగా
మ్రోడులేమొ! మొదలు బీడులేమొ!

నీడవైన నీవె నను వీడినావు
ఆదరింతురె నన్నింక ఐనవారు?
కట్టె ముట్టించుటకు వేచె కన్న కొడుకు

లక్కటా! యేల జీపిత మారిపోదు?

ప్రతి ఉదయము సూర్యుడు నను,
"బ్రతికే ఉన్నావ?" అనుచు ప్రశ్నించినటుల్
మతి దోచును! సతి పీడిన
పతి జీవన్ మృతుడు శుష్క వాక్యము రీతిన్!

యిచట నావంటి వార లనేక మంది
యంత్ర జీపిత మనెడి బకాసురునకు
కన్న బిడ్డల బలిజేసి ఖిన్నులగుచు
మూగ మనసుల రోదించు ముసలి వారు!

ఆదివారము అను మతింతురు అతిథిజనముల లోసికిన్
ఎదురు జూతురు, ఎదురు జూతురు, ఎదురు జూతురు ఆశతో!
చెదరిపోవును ఆశ కాటుక చీకటుల్ చెలరేగగా
ముదుమి మనసుల మరల మరలిటు మోసపుచ్చుట న్యాయమే?

కాటికి కాలుసాచియు నకారణమీ మమకార బంధముల్!
ఏటికి సెప్పు? కాని మనసే పినదాయెను, నాది నాదనున్!
పూటకి పూట కష్టముయి పోయెను లోకపు చీకటింట యీ
నాటక, మింక చాలు, తుది నా గది తల్పులు తట్టుటెన్నడో?

సిన్ను చేరు వేళ యెన్నాళ్ళ కెన్నాళ్ళ
కనుచు, కనుచు నుంటి కాలుని దెస
క్షణము యుగములైన కాలమ్ము సాగదు
మరణమునకు సైన కరుణ రాదు!

పెతలు పెళ్ళగ్రక్కి వేదన రగిలించ
వేడ్క కాదు, కాని పెట్టి మనసు
ఊరుకోదు! బాధ నోరార జెప్పగా
సెవరు గలరు నాకు సీవు తప్ప?

ఇప్పటికే నా బాధలు
చెప్పీ చెప్పీ మనస్సు చెడగొట్టితినా?
చప్పున సిక ముగియించక
తప్పదు...
మరి సెలవు,
సీ సదా, హృదయశ్రీ.